# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# యేసు చేసిన అద్భుతాలు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

ద త్తత చేస ుకు న్న వారు: E. Frischbutter; Sarah S.

అనువాద ము చేసినవారు: Paul Prabhakar P.

Alastair Paterson

స మర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2020 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు

టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

యేసు చాలా అద్భుతాలు చేశాడు. యేసు దేవుని కుమారుడని మాత్రమే నిరూపించుటకు ఈ అద్భుతాలు జరిగాయి.



మొదటి అద్భుతాన్ని యేసు ఒక వివాహవిందులో చేశాడు. ఆ విందులో అందరికి సరిపోయినంత ద్రాక్షారసము లేదు.



యేసు తల్లియైన మరియ ఆ సంగతిని యేసుకు తెలిపింది. యేసు చెప్పిన ప్రకారం చేయమని అక్కడి సేవకులకు చెప్పింది.



“ఈ రాతి బానలను నీళ్ళతో నింపండి”
అని యేసు వారితో అన్నాడు. నీళ్ళతోనా?
అన్నారు వారు. అవును నీళ్ళతోనే
నింపండి అని యేసు ఆజ్ఞాపించాడు.



అప్పుడు యేసు ఆ సేవకులలో ఒకనితో ఇప్పుడు
పాత్రను బానలో ముంచి, విందు
ప్రధానికి మొదట ఇవ్వమని
చెప్పాడు. అద్భుతం!
నీరు రుచికరమైన,
శ్రేష్ఠమైన
ద్రాక్షారసంగా
మార్చబడింది.



ఆ సేవకులు ఆశ్చర్యపోయారు. యేసు ఆ నీళ్ళను ద్రాక్షారసంగా మార్చాడు. దేవుడు మాత్రమే ఇలాంటి అద్భుతం చేయగలడు.



యేసు మరికొన్ని అద్భుతాలు చేశాడు. ఒక సాయంత్రం యేసు శిష్యులతో కలిసి పేతురు ఇంటికి వెళ్ళాడు. పేతురు అత్త జ్వరముతో బాధపడుతూ ఉంది.



యేసు ఆమె చేతిని ముట్టి స్వస్థపరిచాడు. మరుక్షణంలోనే జ్వరం ఆమెను విడిచింది. ఆమె లేచి యేసుకు ఆయన శిష్యులకు ఉపచారము చేయసాగింది.



ఆ సాయంత్రం పట్టణమంతయు యేసు వద్దకు వచ్చింది. గ్రుడ్డివారు, చెవిటివారు, మూగవారు, కుంటివారందరూ మరియు దయ్యములు పట్టిన వారు సహితము స్వస్థతనొందుటకు యేసు వద్దకు వచ్చారు. ఆయన వారినందరిని బాగుచేయగలడా?



దేవుని కుమారుడైన యేసు వారందరిని బాగుచేసి స్వస్థపరిచాడు. మంచములపై తేబడిన వారు లేచి నడచుచూ, గంతులు వేయసాగారు.





కుష్ఠరోగముతో బాధపడుతున్నవారు కూడా యేసు వద్దకు వచ్చారు.

వారందరిని యేసు స్వస్థపరిచాడు.



దయ్యముల చేత బాధింపబడిన స్త్రీ, పురుషులందరూ ఆయన వద్దకు వచ్చారు. ఆయన దయ్యములను ఆజ్ఞచేత వెళ్ళగొట్టాడు.



ఆయన విరోధులు యేసును
ఏమియు
అనలేక
ఊరకున్నారు.



జనసమూహాలు ఎక్కువగా ఉన్నందుచేత నలుగురు మనుష్యులు రోగిగాఉన్న తమ స్నేహితుడిని యేసు ...



... యొద్దకు తెచ్చుటకు ప్రయత్నించారు గాని వారు ఆ పని చేయలేకపోయారు. అప్పుడు వారేం చేశారు?





వారు ఆ రోగిని ఇంటిపైకి
తీసుకువెళ్ళి ఆ ఇంటికప్పును
తీసివేసి తాళ్ళసహాయంతో
రోగిని యేసు ముందుకు
దించారు.

ఇప్పుడు ఆ రోగి
యేసు ముందు
ఉన్నాడు.



యేసు ఆ నలుగురి
విశ్వాసమును చూచి ఆ
రోగితో “నీ పాపములు
క్షమింపబడియున్నవి,
నీ పరుపెత్తుకొని
నడువు” అన్నాడు.
వెంటనే ఆ రోగి
స్వస్థత పొంది
లేచి నిలబడ్డాడు.



ఇది అయిపోయిన తరువాత
యేసు తన శిష్యులతో
కలిసి దోనెలో ఎక్కాడు.
అకస్మాత్తుగా తుఫాను
సంభవించింది.




కాని యేసు దోనె క్రింది భాగంలో నిద్రపోతున్నాడు.
ఆయన శిష్యులు భయంతో
“ప్రభువా, మమ్మును
కాపాడు, మేము
చనిపోతున్నామని
కేకలు వేసి చెప్పారు.”

యేసు తుఫానును గద్దించినప్పుడు సముద్రం
నిమ్మళంగా అయింది. “ఈయన ఏలాంటివాడో”
గాలియు సముద్రమును కూడ ఈయనకు
లోబడుచున్నవి అని ఆయన
శిష్యులు తమలో
తాము అనుకున్నారు.



యేసు చేసిన అద్భుతాలు ఆయన మహిమను చూపించాయి. శిష్యులు ఆయన దేవుని కుమారుడని విశ్వసించారు. యేసు ఇక ముందుకూడా గొప్ప అద్భుతాలు చేయబోతున్నాడని శిష్యులకు తెలియలేదు.



యేసు చేసిన అద్భుతాలు

ఈ కథను మనము బైబిలులో

మత్తయి 8-9, మార్కు 1-2, మార్కు 4, లూకా 4, లూకా 8, యోహాను 2 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ  మనలను స ృష్టించిన అద ్భుతమైన దేవుని గూర్చి తెలియచేస ్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుస ుకోవాలని కోరుకు ంటున్నా డ ు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గ్ృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యొహాను 3:16